RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 324 గురువారం 26 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని

# మంత్రి లోకేశ్ పిలుపు

- మచిలీపట్నం గెలుపు రాష్ట్రవ్యాప్త విజయానికి నాంది అని వ్యాఖ్య
- మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి
- గత ప్రభుత్వ వేధింపులను గుర్తుచేస్తూ, పార్టీ కార్యకర్తల త్యాగాలకు వందనం
- ఈ ఏడాదే నిరుద్యోగ భృతి, 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రకటన
- జూలై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు' ఇంటింటి ప్రచారం
- వైసీపీ నేతలు ఇంకా అహంకారంతోనే ఉన్నారని విమర్శ



అమరావతి : రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ గెలిచినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం ఖాయమైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్రపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఆయన పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ధైర్యంగా నిలబడ్డారని లోకేశ్ ప్రశంసించారు. అదేవిధంగా, మచిలీపట్నంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపునూ అందుకుని, కార్యక్రమాలను మిగతా..2లో

## కేంద్ర కేబినెట్‌లో చంద్రబాబు,లోకేష్‌ను

# మెచ్చుకున్న ప్రధాని

### యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందన్నారు.

- యోగాంధ్రను విజయవంతం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లను కేబినెట్ మంత్రుల ముందు ప్రధాని మోదీ మెచ్చుకున్నారు.
- యోగాంధ్రను ప్రెస్టేజ్‌గా తీసుకుని చంద్రబాబు, లోకేష్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.
- యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు.



న్యూఢిల్లీ, జూన్ 25: ఏపీలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్రపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర ప్రస్తావనకు వచ్చింది. మిగతా..2లో

## నాపై నమోదైన కేసు కొట్టేయండి

# హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్

- సింగయ్య మృతి కేసులో హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్
- హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్‌తో పాటు ఇతర నిందితులు
- పిటిషన్‌పై రేపు విచారణ చేస్తామన్న హైకోర్టు



అమరావతి : సింగయ్య మృతి కేసులో వైఎస్సార్సీపీ అధ?్యక్షుడు జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుతో తమకు సంబంధం లేదంటూ తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై రేపు (గురువారం) విచారిస్తామని న్యాయస్థానం తెలిపింది. పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా గుంటూరులో ర్యాలీ నిర్వహించగా ఏటుకూరు బైపాస్ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద నలిగి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

## యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని

# ఎప్పుడూ చూడలేదు: ప్రధాని మోదీ

- యోగాంధ్రపై కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చ
- ఏపీ ప్రభుత్వం అద్భుతంగా చేసిందని ప్రధాని మోదీ ప్రశంసలు
- యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?ను కేబినెట్ భేటీలో మెచ్చుకున్నారు.
- నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు: పుణెలో మెట్రో రైలు విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.



ఢిల్లి : యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని తానెప్పుడూ చూడలేదని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర అంశాన్ని ప్రస్తావించిన ప్రధాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అద్భుతంగా చేసిందని ప్రశంసలు కురిపించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?ను కేబినెట్ భేటీలో మెచ్చుకున్నారు. చంద్రబాబు, లోకేశ్?ను చూసి మిగతా నేతలు నేర్చుకోవాలని ప్రధాని సూచించారు. నెలపాటు యోగా కార్యక్రమాల నిర్వహణ మర్చిపోలేని అనుభూతి అని మోదీ చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై నివేదిక ఇవ్వాలని మిగతా..2లో

# చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం



ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులు పునరుద్ధరిస్తామని వెల్లడించారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని అన్నారు.

టన్నేల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని అన్నారు.

హైదరాబాద్: జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బంకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా..2లో

# కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు

ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్

మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ

గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ

# ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ

- 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస
- ఇటీవల ఢిల్లీలో రేవంత్‌తో టోనీ బ్లెయిర్ భేటీ
- పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలపై చర్చ
- టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌తో తెలంగాణ ప్రభుత్వ ఒప్పందం
- తెలంగాణ విజన్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్న బ్లెయిర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు.ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంవంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ మిగతా..2లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 26 - 06 - 2025

మొదటి పేజి తరువాయి

## యోగాంధ్ర లాంటి భారీ కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదు: ప్రధాని మోదీ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరామని నివేదిక వచ్చాక మిగతా రాష్ట్రాలకు పంపి స్టడీ చేయాలని చెబుతామని ప్రధాని తెలిపారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 11 ఏళ్లుగా అనేకచోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నానని అయితే ఎక్కడారాని అనుభూతి యోగా డే రోజు విశాఖలో వచ్చిందని ప్రధాని మోదీ కేబినెట్ సహచరులతో ఆనందాన్ని పంచుకున్నారు. నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు: పుణెలో మెట్రో రైలు విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు పచ్చజెండా ఊపింది. అలాగే, ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు కేటాయించింది. ఆగ్రాలో రూ.111.5 కోట్లతో అంతర్జాతీయ పొటాటో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## కేంద్ర కేబినెట్‌లో చంద్రబాబు, లోకేష్‌ను మెచ్చుకున్న ప్రధాని

యోగాంధ్ర విజయవంతమైందని కేబినెట్‌లో ప్రధాని ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ యోగాంధ్రను విజయవంతం చేశారని తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లను కేబినెట్ మంత్రుల ముందు మెచ్చుకున్నారు ప్రధాని. యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందన్నారు. ఇప్పటి వరకూ తాను ఎన్నో కార్యక్రమాలను చూశానని... కానీ యోగాంధ్రలాంటి అతి భారీ కార్యక్రమాన్ని చూడలేదన్నారు. యోగాంధ్రను ప్రెస్టేజ్‌గా తీసుకుని చంద్రబాబు, లోకేష్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఏపీలో నెల రోజుల పాటు యోగాంధ్రను నిర్వహించడం అన్నది మర్చిపోలేని విషయమన్నారు. అసలు 30 రోజుల పాటు సమాజంలోని అన్ని వర్గాల వారిని కలిపి యోగాంధ్రను ఎలా చేశారో నివేదిక ఇవ్వాలని ఏపీని కోరినట్లు కేబినెట్ సమావేశంలో మోదీ తెలిపారు. ఏపీ నుంచి యోగాంధ్రపై నివేదిక వచ్చిన తరువాత దాన్ని అన్ని రాష్ట్రాలకు పంపనున్నట్లు చెప్పారు. ఒక మంచి కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలో చంద్రబాబు, లోకేష్‌ను చూసి మిగతా వారంతా నేర్చుకోవాలని సూచించారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు. యోగాంధ్రకు రెండు గిన్నీస్ రికార్డులతో పాటు పలు రికార్డులు రావడం కూడా సంతోషంగా ఉందని కేబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పుకొచ్చారు.

## చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం: మంత్రి ఉత్తమ్

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటామని అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులు పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని అన్నారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖా సలహాదారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు



మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు. గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ... "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు. చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ



జరిగింది. ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

# మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి

మొదటి పేజి తరువాయి



విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, ముందుగా కార్యకర్తలతో సమావేశం కావడానికే ప్రాధాన్యత ఇచ్చానని, ఇకపై నాయకులందరూ నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతో సమావేశం కావాలని సూచించారు.

### గత కష్టాలను మరువొద్దు, అహంకారం తగదు

ఈ రోజు తాను మచిలీపట్నం వస్తుంటే దారిపొడవునా పోలీసులు పహారా కాస్తున్నారని, గతంలో మనపై అక్రమ కేసులు బనాయించిన వారే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని లోకేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడిది సాధారణమైన మొండి ధైర్యం కాదని, 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన ఆయన్నే, 2014-19 మధ్య ఆయన కట్టించిన బ్లాక్‌లోనే అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. జైలు నుంచి చంద్రబాబు పులిలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు అందరూ గౌరవిస్తారని, అయితే పార్టీ నాయకులు కష్టకాలాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీ కోసం కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్య వంటి వారి త్యాగాలే మనకు ఆదర్శమని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడాను. పార్టీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు.

### సంక్షేమం, అభివృద్ధి మన అజెండా

దేశంలో ఏ పార్టీకీ సాధ్యంకాని విధంగా 94 శాతం సీట్లను కూటమి కైవసం చేసుకుందని లోకేశ్ తెలిపారు. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని, పెద్దఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతిని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలను గౌరవించాలనేది టీడీపీ నినాదమని, అది మన ఇంట్లోనే మొదలుకావాలని సూచించారు. 50 శాతం పనులు మగవారు, 50 శాతం పనులు ఆడవారు చేయాలనే అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చామన్నారు. జులై 5న జరిగే మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్‌లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల ఖాతాల్లో జమచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పింఛను రూ.4 వేలు, దివ్యాంగుల పింఛను రూ.6 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛను అందిస్తున్నామని వివరించారు.

### జూలై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు'

కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జులై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తీసుకెళ్లాలని లోకేశ్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

### వైసీపీ నేతల తీరు మారలేదు

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగానే మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఇప్పటికీ ప్రజలను, కార్యకర్తలను కలవడం లేదని లోకేశ్ విమర్శించారు. "రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్‌రూమ్‌లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం," అని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అహంకారానికి పోకుండా, సౌమ్యంగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. "ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని ఉద్ఘాటించారు.

### డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేశ్ తెలిపారు. ఏపీకి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించి, మోదీకి కానుకగా అందించామని గుర్తుచేశారు. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, కూటమిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ అనేవి జోడెద్దుల బండి వంటివని, రెండింటినీ సమన్వయంతో నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు మంత్రి ఉత్తమ్ గుడ్ న్యూస్

**బనకచర్ల ప్రాజెక్టు చట్టవిరుద్ధమైనదని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని**

**గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్యలతో ముందుకు సాగుతుందని**

**తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నామని చెప్పారు.**



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్యలతో ముందుకు సాగుతుందని రాష్టర్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇవాళ జలసౌధలో ఉన్నత నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్ల ప్రాజెక్టు చట్టవిరుద్ధమైనదని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని అన్నారు. ఈ ప్రాజెక్టును సవాల్ చేయడానికి, తెలంగాణ వాదన బలంగా వినిపించేందుకు చట్టపరమైన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నామని చెప్పారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**ఈనెల 30న పీపీటీ:**

ఈ ప్రాజెక్ట్ విషయంలో ఈ నెల 18వ తేదీనే అఖిలపక్ష పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా మరోసారి పీపీటీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకుగోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ తాజాగా వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తాజా పరిణామాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రులతో సంప్రదింపులు, చేస్తున్న పోరాటం వివరాలను ఈ పీపీటీలో వివరించనున్నారు. ముఖ్యంగా గత బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్ట్ కు ఎలా అంకురార్పణ జరిగిందో స్పష్టమైన డాక్యుమెంట్ల ఆధారాలు చూపడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రస్తుత చర్య వెనుక ఉన్న రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేసేలా ఈ పీపీటీ ఉండనందని చెప్పారు.

ఉద్యోగుల ప్రమోషన్స్, ట్రాన్స్ ఫర్లపై కీలక వ్యాఖ్యలు:

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్డీఎస్ఏ సిఫార్సుల అమల్లో ఆలస్యం తగదని కేంద్ర జలసంఘం మార్గదర్శకాల మేరకు మరమ్మతులు చేయాలని పనుల పురోగతి నివేదికలను వారానికోసారి అందించాలని అధికారులను ఆదేశించారు. సింగూర్ కెనాల్‌తో సహా ఇతర ప్రధాన పనుల స్థితిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టుపై ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో సహా అనేక ఏజెన్సీల నుండి ప్రతిపాదనలు కోరినట్లు అధికారులు మంత్రికి తెలియజేశారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు అదనపు మానవశక్తి నియమించాలని లైడార్ సర్వే నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలపై తక్షణ చర్య తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పదోన్నతులు, బదిలీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తామని మంత్రి అధికారులకు హామీ ఇచ్చారు.

# నాపై నమోదైన కేసు కొట్టేయండి - హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్

మొదటి పేజి తరువాయి



సింగయ్య మృతి కేసులో జగన్ -2గా ఉన్నారు. జగన్?తో పాటు మాజీ మంత్రులు, వైఎస్సార్సీపీ నేతలు పేర్ని నాని (ఏ5), విడదల రజిని (ఏ6) లను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే పేర్ని నాని, విడదల రజనిలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలన్నీ కలిపి హైకోర్టు గురువారం విచారణ జరపనుంది వైఎస్ జగన్‌కు నోటీసులు : సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో పోలీసులు జగన్‌ను ఏ2 నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు నోటీసులు ఇచ్చేందుకు తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కార్యాలయానికి నల్లపాడు పోలీసులు మంగళవారం వెళ్లారు. కార్యాలయ కార్యదర్శి అప్పిరెడ్డి నోటీసులు అందుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని నల్లపాడు పోలీసులు తమ వెంట తీసుకెళ్లారు. సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణం : ఈ కేసులో ఏ1గా కారు డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్, ఏ3గా కారు యజమానిని పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఫార్చ్యూనర్ ఏపీ 40 డీఎస్? 2349గా గుర్తించారు. కారును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మీద కొనుగోలు చేసి ప్రతినిధిగా జగన్ ఓఎస్?డీగా పనిచేసిన కృష్ణ మోహన్?రెడ్డి పేరు పెట్టినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. వీడియో రూపంలో వెలుగులోకి : ఈ నెల 18న వైఎస్ జగన్? మోహన్?రెడ్డి పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో గుంటూరులో ర్యాలీ సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణమనే విషయం వీడియో రూపంలో వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి సంబంధించి వైరలైన వీడియోలో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందే మృతుడు పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఏటుకూరు వద్ద ఆయన కాన్వాయ్ హైవే నుంచి సర్వీసు రోడ్డులోకి మలుపు తిరిగే ప్రదేశంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు జగన్ ప్రయాణిస్తున్న వాహనం ముందుభాగంలో ఎక్కి బీభత్సం సృష్టించారు. పూర్తి ఆధారాలతో నిర్ధారణకు : ఘటన జరిగిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్? మోహన్?రెడ్డి ర్యాలీలో ఉన్న వాహనం సింగయ్యను ఢీకొందని చెప్పి దాని నంబర్?ను ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్?ఐఆర్?లో మాత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదు చేశారు. ఆదివారం వెలుగులోకి వచ్చిన వీడియోలో సింగయ్య జగన్ వాహనం కింద పడిన దృశ్యాలు స్పష్టంగా ఉండటంతో సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి ఆధారాలతో నిర్ధారణకు వచ్చారు.

# కల సాకారం చేసుకుంటున్న తెలుగమ్మాయి

తన కల దిశగా ప్రయాణం: వ్యోమగామి అవ్వాలన్న లక్ష్యం ఏర్పడ్డాక దాని గురించి సమాచారం సేకరించడం మొదలు పెట్టాను. 16 సంవత్సరాల వయసులో 'ఇస్రో వరల్డ్ స్పేస్ వీక్?' లో పాల్గొంది. అక్కడ ఎంపికైన 2000 ప్రాజెక్టుల్లో తనదీ ఒకటి. అలా ఆ చిన్నారి తన కల దిశగా ప్రయాణం ప్రారంభించింది. ఆస్ట్రోనాట్?లకు అవసరమని స్కూబా డైవింగ్?నీ ప్రయత్నించిందంటే అన పట్టుదలేంటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు, దేశంలోనే అతి చిన్న వయసులో అడ్వాన్స్?డ్? స్కూబా డైవర్?గాను కూడా నిలిచింది. జాహ్నవి ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్? చదివింది. బీటెక్? చేస్తున్నప్పుడే, నాసా పదిరోజుల ప్రోగ్రామ్?కి ఎంపికైంది. ఆ అవకాశాన్ని పొందిన మొదటి భారతీయురాలు జాహ్నవి. మిషన్? డైరెక్టర్?గా మినీ రాకెట్, అండర్ వాటర్ రాకెట్? లాంచ్?లోనూ భాగమైంది. ఆ అనుభవం 2022వ సంవత్సరంలో పోలాండ్?లో లూనార్ మిషన్?లో పాల్గొనే అవకాశాన్ని ఇచ్చింది. 'అక్కడ అచ్చం చంద్రుడిపై ఉండే వాతావరణమే ఉంటుంది. కాకపోతే అది మానవ నిర్మితం. ఆ వాతావరణంలో12 రోజులు గడిపాను. ఆ రోజు నా ఐదేళ్ల నాటి కల నిజమైంది' అంటుంది జాహ్నవి. అతిపిన్న వయస్కురాలైన అనలాగ్ వ్యోమగామిగా గుర్తింపు పొందిన జాహ్నవి, ఐస్?లాండ్?లో జరిపే జియాలజీ శిక్షణకు ఎంపికైన తొలి భారతీయురాలు కూడా మరి. రెండు సూర్యోదయాలు - రెండు సూర్యాస్తమయాలు: 2023లో ఇంటర్నేషనల్ ఇన్?స్టిట్యూట్ ఫర్ ఆస్ట్రోనాటికల్ సైన్స్?లో చేరే అవకాశం వచ్చింది. ఇదివరకే ఒకసారి తిరస్కరణకు గురైంది, జాహ్నవికి అది గొప్ప అవకాశమే. అక్కడు సిమ్యులేషన్స్, ఫ్లైట్ ఎక్సర్?సైజెస్, మిషన్ డ్రిల్స్ వంటి అనేక విషయాల్లో నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ తీసుకుంది. ఇటీవలే అంతరిక్షంలోకి అడుగుపెట్టే అవకాశాన్నీ అందుకుంది. దీనికోసం మూడు సంవత్సరాల పాటు ఆస్ట్రోనాట్ ట్రైనింగ్?లో పాల్గొంటుంది. ఫ్లైట్ సిమ్యులేషన్, స్పేస్‌క్రాఫ్ట్ ప్రొసీజర్లు, సర్వైవల్ ట్రైనింగ్, మెడికల్, సైకలాజికల్ అసెస్‌మెంట్లు ఇందులో భాగంగానే ఉంటాయి. ఇది పూర్తయిన తర్వాత 2029లో 5 గంటల పాటు ఆర్బిటర్ స్పేస్ ఫ్లైట్?లో ప్రయాణించనుంది జాహ్నవి. అమ్మాయిలకు సులువు కాదన్న మాటలు : 'మానవ అంతరిక్ష ప్రయాణంలో ఇది ఒక ముందడుగు. ఈ ప్రయాణంలో రెండు చొప్పున సూర్యోదయాలు, సూర్యాస్తమయాలను గమనించనున్నాం. ఈ అవకాశం అందుకోవడం గొప్పగా భావిస్తున్నా' తన ప్రయాణంలో ఎన్నో గుర్తింపులూ, అవార్డులూ అందుకుంది. అడ్వెంచర్ స్పోర్ట్స్?లో రికార్డులు కూడా సృష్టించింది. అలాగని తన ప్రయాణమేమీ సులభమైనది కాదు. 'అమ్మాయిలకు సులువు కాదన్న' మాటలు, రోజులపాటు శిక్షణలో భాగంగా ప్రపంచానికి, అయినవాళ్లకు దూరంగా ఉండాలి, సరైన ఆహారము కూడా ఉండదు. కానీ ఇవన్నీ కలల సాధనలో మామూలే అనుకుంటూ ముందుకు సాగింది జాహ్నవి. అంతేకాకుండా, 'పట్టుదల ఉండాలే కానీ ఏదీ అసాధ్యం కాదని' యువతలో స్ఫూర్తినీ నింపుతోంది 23 సంవత్సరాల అమ్మాయి. అంగారకుడిపై అడుగుపెట్టాలి, భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలలో దేశం తరపున ప్రాతినిధ్యం వహించాలన్నవి తన లక్ష్యాలు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 26 - 06 - 2025

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 25 :** వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. శేఖర్ స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం రోడ్డు క్రాస్ చేస్తున్న టాటా ఏసీ వాహనాన్ని అతివేగంగా వచ్చి శేఖర్ ఢీకొట్టాడు. అతివేగంగా ఢీకొట్టడంతో శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న వరుస ప్రమాదాలతో వాహనదారులంతా నెమ్మదిగా , జాగ్రత్తగా నడపాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పోలీసులు సూచిస్తున్నారు.

# రాజన్న ఆలయంలోని పలు విభాగాల్లో ఇంచార్జ్ ఈఓ రాధ బాయి ఆకస్మిక తనిఖీలు



**తెలంగాణ సేన, వేములవాడ, జూన్ 25 :** రాజన్న ఆలయ ఇంచార్జ్ ఈఓ రాధ బాయి ఆలయం లోని శానిటేషన్ మరియు సెంట్రల్ గోదాం, భక్తులకు ఉచితముగా వితరణ చేసే పులిహోర ప్రసాదం తయారీని బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసారు. వీరి వెంట పర్యవేక్షకులు జి శ్రీనివాస్ ,ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై చిత్రలేఖనం పోటీలు, అవగాహన కార్యక్రమాలు.....

– విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి

– వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య




**తెలంగాణ సేన,వేములవాడ రూరల్, జూన్ 25 :** జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా – అవగాహన వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వారోత్సవాలలో భాగంగా, వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ,విద్యార్థి దశ నుంచే డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని నొక్కి చెప్పారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల గురించి,వాటి వల్ల కలిగే నష్టం గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని తెలిపారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన ఏర్పడితే, వారు వాటి జోలికి వెళ్లకుండా ఉంటారని,అంతేకాకుండా వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా అవగాహన కల్పించగలరని వివరించారు. తద్వారా ప్రతి ఒక్కరికి మాదక ద్రవ్యాల పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలియజేయాలని శ్రీనివాస్ కోరారు.

# పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలి.....

– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 25 :** అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి,విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

# జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు

బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ నాయక్



**కొత్తగూడ తెలంగాణ సేన :** కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చెటని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ పేర్కొన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

# ముఖ్యమంత్రి సొంత జిల్లా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థుల ధర్నా





**తెలంగాణ సేన :: మహబూబ్ నగర్** జిల్లా ముఖ్యమంత్రి సొంత పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని యూనివర్సిటీ గేటు ముందు కూర్చొని ఆందోళన. యూనివర్సిటీలో చదివే నిరుపేద విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫల మైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం పెట్టడం లేదని, నాణ్యత లేదని వండిన అన్నం గేట్ ముందు పెట్టి ధర్నా. వీసి, వార్డెన్ పట్టించుకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు.

# రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి.....

– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 25 :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూడపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్, ఐడి కార్డ్ అందించాలని, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని,అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 29వ తేదీన కోడెల పంపిణీ కార్యక్రమం...

– అర్హులైన రైతులు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

– ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి



**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 25 :** ఈ నెల 29వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో గల కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 250 కోడెలను ఆదివారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని అన్నారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# యువత క్రీడల్లో రాణించాలి - చల్మెడ

పట్టణంలో ముద్రకోల వెంకన్న ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చల్మెడ





**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 25 :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న ఆధ్వర్యంలో ఐబీపీ గ్యాస్ గోదాం మైదానంలో ఏర్పాటుచేసిన ముద్రకోల వెంకన్న ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు క్రీడాకారులతో మాట్లాడి,టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. యువత క్రీడల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. యువతను ప్రోత్సహిస్తూ ఇలాంటి టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశంను ఆయన అభినందించారు. అనంతరం నిర్వాహకులు, క్రీడాకారులు చల్మెడ లక్ష్మీనరసింహారావును శాలువతో సత్కరించి సన్మానించారు. మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో 17వ వార్డు నుండి నాలుగు జట్లు పాల్గొంటున్నాయని, శుక్రవారం ఫైనల్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్‌లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, అంజద్ పాషా, సందీప్, పర్వేజ్, గణేష్, రాకేష్, గోసుకుల రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లురి విష్ణు, మిరియాల సంతోష్, కందుకురు తారక్, శీలం విజయ్ యాదవ్, మద్దినేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ తీర్మానం మేరకు అమలు చేయకపోతే పోరాటం ఉధృతం

బీసీ బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలి

పంచాయితీలలో బీసీల కు 42 శాతం రిజర్వేషన్ లు

బీసీలు ఎదగకుండా రేవంత్ రెడ్డి సర్కార్ సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీ రాందేవ్ యాదవ్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 25. :** రానున్న పంచాయితీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీ రాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం రామ రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. అసెంబ్లీలో చేసిన తీర్మానం బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీసుకురావాలి అని అన్నారు. సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీ ప్రకారం , పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కామారెడ్డి డిక్లరేషన్ హామీ అమలు చేయాలి అని ,లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలమే అని పేర్కొన్నారు. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12 శాతం. దాట లేదని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆటవిక న్యాయంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ,మీరే ముఖ్యమంత్రి ఇంకా చెల్లదు. . మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు. పి రాజ్యాంగం లోని 253 డి 6 టి 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు . పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70 శాతం అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు హామీలు ఇచ్చి తప్పించు ఉందాం మంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని తిరగ రాస్తాం , తెలంగాణ ఉద్యమంలో 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లుకు జీవో తీసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మహిపాల్ రెడ్డి, మోట నవీన్ కుమార్, పులిగిల్ల కృష్ణయ్య, ఆకిటి శివ,మోటి శివ, సాయి, మల్లేష్, విష్ణుమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.





**నిర్మల్/జూన్ 25/తెలంగాణ సేన న్యూస్.:** జిల్లాలో వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, కాలానుగుణ వ్యాధుల నివారణ, టిబి వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నందున ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడినన్ని వ్యాధి నిర్ధారణ కిట్లు, ఔషధాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. టిబి వ్యాధిని నిర్మూలించేందుకు టిబి ముక్త భారత్ కార్యక్రమం పరిధిలో అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. టిబి బాధితులకు సమయానికి వైద్య సేవలు అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, డి.సి.ఎచ్ డా. సురేష్,డా. విజయానంద్ వైద్య శాఖ అధికారులు రవీందర్, రాజా రమేష్, ఆశిష్ రెడ్డి, బోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ శ్యామ్ రాథోడ్ జన్మదినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ

ఐసీసీ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో పండ్ల పంపిణి



**నిర్మల్ / భైంసా:/తెలంగాణ సేన న్యూస్.** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్, ప్రసిద్ధ మోటివేషన్ స్పీకర్, లైఫ్ కోచ్ శ్యామ్ రాథోడ్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం భైంసా ఏరియా ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాడేకార్ లక్ష్మణ్ గారు, సంస్థ సెక్రటరీ అనిల్ దుగ్గే గారు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాడేకార్ లక్ష్మణ్ మాట్లాడుతూ %-% "శ్యామ్ రాథోడ్ గారు మానవతా విలువలతో పయనిస్తున్న ప్రముఖ మార్గదర్శకులు. వారి పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరావు పటేల్ సీనియర్ జర్నలిస్ట్, గడ్డం శ్రీను, ఆసుపత్రి సిబ్బంది, ఇంపాక్ట్ సభ్యులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 26 -06 - 2025

## జయన్న ఫౌండేషన్ దాతృత్వం: నిరుపేద కుటుంబానికి జైపాల్ రెడ్డి అండ.




**తెలంగాణ సేన హుజురాబాద్, జూన్ 25** :హుజురాబాద్ మండలం, కనకలగిద్ద గ్రామానికి చెందిన నిరుపేద తాపీ మేస్త్రీ, సగర ఉప్పర కులస్తుడు కురిమిండ్ల నారాయణ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. ఈ విషయం తెలుసుకున్న జయన్న ఫౌండేషన్ ఛైర్మన్ జైపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు.మానవతా దృక్పథంతో నారాయణ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న జైపాల్ రెడ్డి, వారికి 50 కిలోల బియ్యంతో పాటు ?5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు కొల్లూరి బుచ్చయ్య, కానిగంటి శ్రీనివాస్, కురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.జయన్న ఫౌండేషన్ అందించిన ఈ సహాయం పట్ల గ్రామస్తులు మరియు మృతుడి కుటుంబ సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్ రెడ్డి దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**తెలంగాణ సేన** : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12 వార్షికోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ ఆధ్వర్యంలో బుదవారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు గా నిలవాలని,అన్నారు రంగారెడ్డి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి సేవలు అభినందనీయమని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం





**తెలంగాణసేన** : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమావాస్య అన్నదాన కార్యక్రమం బుదవారం 60 వ నెలకు చేరుకుంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్, మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్య రోజున అన్నదానం నిర్వహిస్తే పితృదేవతలకు శాంతి కలుగుతుందని,ప్రతి అమావాస్య రోజున అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభిందనీయం అని, ఈరోజు కీర్తిశేషులు అత్తెల్లి భద్రయ్య, బాల్ లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం అత్తెల్లి అంజయ్య,విజయలక్ష్మి, మరియు అత్తెల్లి లక్ష్మయ్య పద్మ దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దాదాపు 5 సంవత్సరాలుగా ప్రతి నెల క్రమం తప్పకుండా అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్,ప్రశాంతి, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ,రుక్మయ్య, దొంతుల సత్యనారాయణ,గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్,కాశీనాథ్,మహేందర్, సిద్ది రామచంద్రం,నవీన్, కొమరవెల్లి ప్రవీణ్, కైలాస ప్రశాంత్,వెంకటేష్, నరేష్ , సిద్దేశ్వర, దూబకుంట లచ్చులు, శంకరయ్య,గందే సంతోష్, పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాగరాజు నేత,ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కసాయి కూతురు.. కన్నతల్లి హత్య



**తెలంగాణ సేన న్యూస్:కుత్బుల్లాపూర్ జూన్ 25** : తమ ప్రేమకు అడ్డు వస్తుందని కోపంతో, ప్రియుడితో కలసి కన్న తల్లి హత్య చేసిన కూతురు.కన్న తల్లి అని చూడకుండా కుమార్తె దారుణానికి ఒడిగట్టింది. తన ప్రియుడు అతని సోదరుడితో కలిసి హత్య చేసింది. అయితే ఈ దారుణానికి పాల్పడిన ముగ్గురూ మైనర్లే కావడం విశేషం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. కసాయి కూతురు కన్న తల్లి అని చూడకుండా ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎన్ ఎల్బీనగర్లో నివాసముండే సట్ల అంజలీని తన ప్రియుడితో కలిసి గొంతు నులిమి, సుత్తితో తలపై కొట్టి కుమార్తె తేజశ్రీ (16 ) హత్య చేసింది. తన ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలిసి తల్లి మందలించిందనే కోపంతో ఈ దారుణానికి పాల్పడింది. తేజశ్రీ తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్లా యశ్వంత్(18)తో కలిసి హత్యకు పాల్పడింది. కాగా తేజశ్రీ (16) పదవ తరగతి చదువుతోంది. 8 నెలల క్రితం ఇంస్ట్రాగ్రామ్ లో పరిచయమైన లవర్ బాయ్ తో హత్య చేయించింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాల్పడిన అందరూ మైనర్లే కావడం గమనార్హం. ఈనెల 19న ఇంట్లో నుంచి మైనర్ బాలిక తేజశ్రీ ప్రియుడుతో ఏకాంతంగా గడిపేందుకు.వెళ్లిపోయింది. దీంతో కూతురు కనిపించకపోవడంతో తల్లి అంజలి అల్లాడిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది.అనంతరం ప్రియుడు శివ మైనర్ బాలికను తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాడు. దీంతో పోలీసులు శివకు నోటీసులు ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో తమను విదదీస్తున్నతల్లిని చంపేయాలని కుమార్తె తేజశ్రీ నిర్ణయించుకుంది. ప్రియుడు శివ, అతని సోదరుడి సహాయంతో చున్నీతో మెడను బిగించి హతమార్చాలని వారు ప్రయత్నించారు. అయితే అప్పటికి ఆమెకు ప్రాణం పోకపోవడంతో సుత్తి తో తలపై పలుమార్లు బలంగా మోదీ చంపినట్లు నిందితులు ఒప్పుకున్నారు. తల్లిని హత్య చేసింది. తన ప్రేమకు తల్లి అడొస్తోందనే కోపంతో తల్లిని హత్య చేసింది.

# నిర్మల్ జిల్లాలో చెక్ డ్యామ్‌ల ధ్వంసంపై రచ్చ..!!

వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863








**నిర్మల్/జూన్ 25/తెలంగాణ సేన న్యూస్.** : నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్ట్ కింద భూగర్భ జలాలను పెంపొందించడానికి గత ప్రభుత్వం, అప్పటి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చొరవతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. ఈ చెక్ డ్యామ్‌ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అద్భుతమైన పంటలు పండిస్తున్నారు , నిర్మల్ పట్టణానికి సమీపంలోని సిద్దాపూర్ వద్ద ఉన్న %+చీ=% కాలనీ కి జరుగుతున్న వరద ముంపును చెక్ డ్యామ్ ద్వారా జరుగుతున్నదనే భ్రమలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే, అధికారులు కలిసి ఈ చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేయడంపై ప్రజా సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. భూగర్భ జలాల చట్టం కింద సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

**కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా, చట్ట ఉల్లంఘన ఆరోపణలు**

చెక్ డ్యామ్‌ల ధ్వంసంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు వృథా అయ్యాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, చెక్ డ్యామ్‌లు భూగర్భ జల మట్టాలను పెంచడంలో, వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడంలో మత్స్యకారుల జీవనోపాధికి తోడ్పడతాయి. అయితే, సిద్దాపూర్ వద్ద ఉన్న %+చీ=% కాలనీ స్వర్ణ నది దగ్గరగా కాలనీ నిర్మాణం జరగడంతో ప్రతీ ఏడాది భారీ వర్షాలకు వరద ముంపు సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేయడం సరికాదని, ఇది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని ప్రజా సంఘాల వాదన. ఈ చర్య గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు కూడా తీవ్ర నష్టం చేకూరుస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భూగర్భ జలాల చట్టం – నియమ నిబంధనలు: వాల్టా చట్టాల స్ఫూర్తి**

భారతదేశంలో భూగర్భ జలాల పరిరక్షణ, నియంత్రణకు సంబంధించిన చట్టాలున్నాయి. ఈ చట్టాలు భూగర్భ జలాల స్థాయిని కాపాడటానికి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి రూపొందించబడ్డాయి. చెక్ డ్యామ్‌లు వంటి నిర్మాణాలు ఈ చట్టాల పరిధిలోకి వస్తాయి. ఒకవేళ భూగర్భ జలాలకు సంబంధించిన నిర్మాణాలను ధ్వంసం చేస్తే, అది చట్టపరమైన ఉల్లంఘన అవుతుంది. చెక్ డ్యామ్‌ల ధ్వంసం భూగర్భ జలాల చట్టం కింద నేరం అవుతుందని, తక్షణమే సంబంధిత అధికారులు మరియు రాజకీయ నాయకులపై కేసులు నమోదు చేయాలని ప్రజా సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. దేశంలోని అనేక రాష్ట్రాలకు భూగర్భ జలాల నియంత్రణకు సంబంధించి సొంత చట్టాలున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ భూగర్భ జల (నియంత్రణ, అభివృద్ధి, నిర్వహణ) చట్టం, 2002 వంటివి. ఈ చట్టాలు భూగర్భ జలాల వినియోగాన్ని, వాటి పునర్నిర్మాణాన్ని, కాలుష్యం నుండి కాపాడటాన్ని నియంత్రిస్తాయి. వాల్టా (%ఔూూూ%) వంటి అంతర్జాతీయ చట్టాలు లేదా ఒప్పందాలు సాధారణంగా నదులు లేదా జలవనరుల నిర్వహణకు సంబంధించినవి అయినప్పటికీ, వాటి అంతర్లీన సూత్రాలైన పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలు స్థానిక భూగర్భ జల నియంత్రణ చట్టాలకు ప్రేరణగా నిలుస్తాయి. చెక్ డ్యామ్‌ల ధ్వంసం అనేది భూగర్భ జలాల నిర్వహణ మరియు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసే చర్యగా పరిగణించబడుతుంది.

**భవిష్యత్ పరిణామాలు, ప్రజా ఆందోళనలు**

ఈ పరిణామం నిర్మల్ జిల్లాలోని భూగర్భ జలాల స్థాయిపై, రైతుల వ్యవసాయ కార్యకలాపాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉంది. చెక్ డ్యామ్‌ల ధ్వంసం వల్ల భూగర్భ జల మట్టాలు తగ్గి, సాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక కాలనీ వరద ముంపునకు గురవు తున్నప్పుడు, దానికి శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించకుండా, భూగర్భ జలాలకు జీవనాడి వంటి చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేయడం విజ్ఞత కాదని ప్రజా సంఘాలు వాదిస్తున్నాయి. ఈ చర్య ప్రజా వ్యతిరేకమైనదిగా పరిగణించి, ఇప్పటికే ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కీలక అంశంపై ప్రభుత్వం మరియు అధికారులు ఎలా స్పందిస్తారో, ప్రజా సంఘాల డిమాండ్లను ఎలా పరిగణనలోకి తీసుకుంటారో వేచి చూడాలి. భూగర్భ జలాల పరిరక్షణకు, ప్రజాధనం సక్రమ వినియోగానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి. ఈ వివాదంపై తదుపరి విచారణ , చర్యలు ఎలా ఉంటాయో చూద్దాం.

# ఎమర్జెన్సీని మించిన నిర్బంధం ఆపరేషన్ కగార్




**తెలంగాణ సేన న్యూస్, హైదరాబాద్: :** ఇందిరా గాంధీ భారత ప్రధానిగా ఉన్న కాలంలో ఆమెపై వచ్చిన విమర్శలను ఎదుర్కొనడంలో భాగంగా సమాజాన్ని నిషేధం చేయడం కోసం ఎమర్జెన్సీ నిర్బంధాన్ని ప్రకటించింది ఆ ఎమర్జెన్సీకి ఇప్పటికి 50 వేలు పూర్తవుతుంది కాలంలో ఆ ఎమర్జెన్సీ చేసుకున్న ప్రతి ఒక్క రాజకీయ పార్టీ అది రాజ్యాంగ వ్యతిరేక చర్యంగా అది ప్రజాస్వామ్య విరుద్ధంగా ఇందిరాగాంధీ పరిపాలన చేసిందని అప్పటి ప్రతిపక్ష పార్టీలు ప్రకటిస్తూ వస్తున్నాయి లక్షలాదిమందిని బంధంలో ఎన్కౌంటర్తో దేశం మొత్తం ఎమర్జెన్సీ నిబంధాన్ని చవిచూసింది ఆ నిర్బంధాన్ని ఇప్పటి మేధావులు తీవ్రంగా ఖండిస్తూనే ఉన్నారు హక్కుల సంఘం అవరహక్కుల సంఘం కూడా అనేక హీరో ఎమర్జెన్సీ రోజు నిబంధాన్ని ప్రజలకు తెలియజేస్తూనే వస్తున్నాం ఎమర్జెన్సీ నిబంధనలు ఎన్కౌంటర్ అత్యల్లేని ఒక ప్రజాస్వామికి పాలన కోసం ప్రజలందరికీ కూడా కట్టడంలో హక్కుల సంఘాలుగా ముందు నిలబడ్డాం కానీ ప్రశ్నించే గొంతు కలను ఉన్న పౌర ప్రజాస్వామ్య హక్కుల సంఘాల నేతలను కూడా నిర్బంధానికి గురి చేయడం లో భాగంగా అర్బన్ నక్సల్స్ పేరుతో అలవికాన నిర్బంధాన్ని కృప చట్టంతో అమలు చేసి నిర్బంధాలకు గురిచేసి నా స్థితిని మనందరం చూస్తున్నాం ఇందులో భాగంగానే ఫాదర్బన్ స్వామిని కూడా ప్రభుత్వం వ్యవస్థలకు తాత్యకు గురిచేసింది ప్రొఫెసర్ సాయిబాబాని కూడా అదే స్థాయిలో నిర్బంధాన్ని గురిచేసి అంతిమంగా తన చేతికి రక్త మరకలు అంటకుండా హత్య చేసింది మీరు ప్రజాస్వానికి జరుగుతున్న నిర్బంధకం ముఖ్యంగా ప్రభుత్వాలు ఆలోచనలో మునిగి తేలుతున్న సందర్భంలో డాక్టర్ . నరేంద్ర ద బల్ కార్ .గౌరీ లంకేష్ .ప్రొఫెసర్ కల్బర్గీ . ప న్సారే హత్య అత్యంత కిరాతకంగా హత్య చేయగా ఈ స్థితిలో ఈ మధ్యకాలంలో ముఖేష్ చంద్రకళన జనరేషన్ కూడా హత్యగావించబడ్డాడు దేశంలో వార్త సేకరణ నిజమైన వార్తలు ప్రజలకు తెలియజేయునది లేకుండా పత్రిక స్వేచ్ఛ పూర్తిగా ప్రమాదంలో పడింది అన్ని వ్యవస్థలు కూలిపోయి ప్రభుత్వం ఏది చెప్తే అదే న్యాయంగా చట్టంగా కొనసాగుతున్న కాలంలో ఎమర్జెన్సీ ప్రకటించకుండా ఎమర్జెన్సీ ని మించిన అత్యలు ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి ప్రభుత్వం పూర్తిగా అంతకు స్వాగతం కలిగి ఉన్నది

హైదరాబాద్ అధ్యక్షుడు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాడభూషణ్ శ్రీధర్. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్. ఎన్ నారాయణ రావు. హైకోర్టు న్యాయవాది రఘునాథ్. జయరా%శీ% తదితరులు పాల్గొన్నారు



# మోకాళ్ల నొప్పులకు నో!

సాధారణంగా వయసు పెరిగేకొద్దీ కీళ్లు అరిగి నొప్పులు మొదలవుతాయి. కానీ, ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో చిన్న వయసులోనే కీళ్ల సమస్యలు పలకరిస్తున్నాయి. శరీరంలో క్యాల్షియం, ప్రొటీన్ లోపం వల్ల మోకాలి నొప్పులు వస్తుంటాయి. అయితే, కొన్నిరకాల ఆహార పదార్థాలతో ఈ సమస్య నుంచి బయటపడొచ్చని అంటున్నారు నిపుణులు.

యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలతో నిండిన పసుపు సహజసిద్ధంగానే ఆర్థరైటిస్‌ను నివారిస్తుంది. దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. మంచి ఫలితం కనిపిస్తుంది.

వెల్లుల్లిలో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.దఅల్లంలో ఉండే యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. మోకాళ్ల నొప్పులను సమర్థంగా తగ్గిస్తాయి. తాజా అల్లంతోపాటు శొంఠి రూపంలో తీసుకున్నా.. నొప్పులు తగ్గుముఖం పడతాయి. వాల్‌నట్స్, బాదం, అవిసెలు, చియా, పైన్ గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లవాపును తగ్గించడంలో సమర్థంగా పనిచేస్తాయి. యాపిల్స్, ఆప్రికాట్, క్రాన్ బెర్రీస్ వంటి పండ్లలో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని తొలగిస్తాయి. నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి.

ఆకుకూరల్లోనూ విటమిన్లు, ఖనిజాలు, యాంటి ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో ముందుంటాయి. బ్రకోలీ, కేల్, పాలకూర వంటి ఆకుకూరలు మోకాళ్ల నొప్పులను అదుపులో ఉంచుతాయి.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

